ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పేజీలు : 4 | సంపుటి : 01 | - సంచిక 194 | ఆంధ్ర ప్రదేశ్ , తెలంగాణ | ఆదివారం 20- 10 - 2024 | వెల - 2
Digital Edition

### అశోక్ నగర్ చౌరస్తాలో...
## బండి సంజయ్‌ని అదుపులోకి తీసుకున్న పోలీసులు

- గ్రూప్-1 అభ్యర్థులను పరామర్శించేందుకు వెళ్లిన బండి సంజయ్
- విద్యార్థులతో కలిసి సచివాలయానికి బయలుదేరిన సంజయ్
- హర్యానా, జమ్ము కశ్మీర్‌లో కాంగ్రెస్ ఖర్చు చేసిన డబ్బు బీఆర్ఎస్‌దేనని ఆరోపణ



కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్‌ని హైదరాబాద్‌లోని అశోక్ నగర్‌లో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. గ్రూప్-1 అభ్యర్థులకు మద్దతుగా ఛలో సచివాలయం కార్యక్రమానికి ఆయన పిలుపునిచ్చారు. దీంతో పోలీసులు అయనను అదుపులోకి తీసుకున్నారు.

4 లో

**అమరావతి సెప్టెంబర్ 19, రిపబ్లిక్ న్యూస్ :** ఆగిపోయిన రాజధాని అమరావతి పనులకు ఏపీ ప్రభుత్వం మళ్లీ శ్రీకారం చుట్టబోతోంది. అమరావతి పనులను ముఖ్యమంత్రి చంద్రబాబు ఈరోజు పునఃప్రారంభించనున్నారు. ఈ ఉదయం 11 గంటలకు ఆ పనులకు శ్రీకారం చుట్టనున్నారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో రూ. 160 కోట్లతో ఏడు అంతస్తుల్లో కార్యాలయ పనులను సీఆర్డీఏ చేపట్టింది. ఆ పనులను గత వైసీపీ ప్రభుత్వం పక్కన పెట్టింది.

ఈ నెల 16న జరిగిన సీఆర్డీఏ సమావేశంలో అమరావతి పనుల పునఃప్రారంభంపై కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గతంలో 130 సంస్థలకు కేటాయించిన భూములు, ప్రస్తుత అమరావతి పరిస్థితి సహా మొత్తం 12 అంశాలపై ఈ సమావేశంలో చర్చించారు. గతంలో భూమి పొందిన వారు మళ్లీ పనులను కొనసాగించే అంశంపై చంద్రబాబు మాట్లాడారు.

-మిగతా 2లో




# పనులను నేడు పునఃప్రారంభించనున్న : సీఎం

### ఇంటర్ విద్యార్థినిపై పెట్రోల్ పోసి నిప్పంటించిన మాజీ ప్రియుడు...

- ఘటనపై ఆరా తీసిన సీఎం చంద్రబాబు
- వైఎస్సార్ జిల్లాలో ఘటన
- మాట్లాడాలి రమ్మంటూ పిలిచి దారుణానికి పాల్పడిన యువకుడు
- 80 శాతం కాలిన గాయాలతో చావుబతుకుల్లో అమ్మాయి
- నిందితుడ్ని వెంటనే అరెస్ట్ చేయాలన్న సీఎం చంద్రబాబు



**వైఎస్సార్ జిల్లా సెప్టెంబర్ 19, రిపబ్లిక్ న్యూస్** వైఎస్సార్ జిల్లా లో ఓ ఇంటర్ విద్యార్థినిపై మాజీ బాయ్ ఫ్రెండ్ పెట్రోల్ పోసి నిప్పంటించిన ఘటన చోటు చేసుకుంది. ఇప్పుడా విద్యార్థిని చావుబతుకుల మధ్య కొట్టుమిట్టాడుతోంది.

## పవన్ సమక్షంలో జనసేనలో చేరిన ముద్రగడ కుమార్తె క్రాంతి

- నేడు జనసేన పార్టీలో భారీగా చేరికలు
- ముద్రగడ క్రాంతికి, ఆమె భర్తకు జనసేన కండువా కప్పిన పవన్
- జనసేనలోని చేరిన పలువురు గుంటూరు కార్పొరేటర్లు




వైసీపీ నేత ముద్రగడ పద్మనాభం కుమార్తె క్రాంతి నేడు జనసేన పార్టీలో చేరారు. జనసేన పార్టీ అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆమెకు కండువా కప్పి పార్టీలోకి సాదర స్వాగతం పలికారు. క్రాంతి భర్త కూడా పవన్ కల్యాణ్ సమక్షంలో జనసేన తీర్థం పుచ్చుకున్నారు.

వీరే కాకుండా... గుంటూరు కార్పొరేషన్ కు చెందిన పలువురు కార్పొరేటర్లు, కొందరు జగ్గయ్యపేట మున్సిపల్ కౌన్సిలర్లు కూడా జనసేనలో చేరారు. పెడన నియోజకవర్గం నుంచి ఓ ఎంపీటీసీ, పలువురు మాజీ ఎంపీటీసీలు, సర్పంచిలు కూడా పార్టీలోకి వచ్చారు. వీరందరికీ పవన్ జనసేన కండువాలు కప్పి పార్టీలోకి స్వాగతించారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, జనసేన పార్టీలోకి చేరికలు తమపై ప్రజల్లో ఉన్న నమ్మకాన్ని మరింత పెంచాయని అన్నారు.

2 లో

## గ్రూప్-1 పరీక్షలు, జీవో 29పై సీఎం రేవంత్ కీలక ప్రకటన..



**తెలంగాణ రిపబ్లిక్ న్యూస్** గ్రూప్-1 అభ్యర్థుల ఆందోళనపై స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి.. గ్రూప్ 1 పరీక్షల నిర్వహణపై కీలక ప్రకటన చేశారు. ఈ నెల 21వ తేదీ నుంచి గ్రూప్ 1 పరీక్షలు యధాతథంగా జరుగుతాయని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. విద్యార్థులు పరీక్షలకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. 95శాతం మంది అభ్యర్థులు ఇప్పటికే హాల్ టికెట్లు డౌన్ లోడ్ చేసుకున్నారని, మరో 5శాతం మంది డౌన్ లోడ్ చేసుకోవాలని సూచించారు. ప్రతిపక్షాల మాయ మాటలు నమ్మొద్దని, వారి ఉచ్చులో పడొద్దని విద్యార్థులకు సూచించారు

2 లో




- ఉచిత ఇసుక విధానంలో సవరణ ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం
- సీనరేజ్ వసూళ్లు ఎత్తివేస్తున్నట్లు సీఎం చంద్రబాబు ప్రకటన
- ఇసుక క్వారీల నుంచి ట్రాక్టర్ల ద్వారా కూడా ఉచిత రవాణాకు అనుమతి

ఏపీలో గృహ నిర్మాణ దారులకు ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. ఇకపై రీచ్ (ఇసుక క్వారీ)ల నుంచి సొంత అవసరాలకు ట్రాక్టర్‌ల ద్వారా కూడా ఉచితంగా ఇసుకను తీసుకెళ్లేందుకు ప్రభుత్వం అనుమతినిచ్చింది. ఈ మేరకు గనుల శాఖ ముఖ్య కార్యదర్శి ముకేశ్ కుమార్ మీనా ఉత్తర్వులు జారీ చేశారు. ఉచిత ఇసుక విధానంలో భాగంగా ప్రభుత్వం ఈ మార్పులు చేస్తూ సవరణ ఉత్తర్వులను జారీ చేసింది.

ప్రజలు సొంత అవసరాలకు గతంలో రీచ్‌ల నుంచి ఇసుక తీసుకెళ్లేందుకు ఎడ్ల బండ్లకు మాత్రమే అనుమతి ఉండేది. ఇప్పటి నుంచి ఎడ్ల బండ్లతో పాటు ట్రాక్టర్‌లోనూ ఇసుకను తీసుకుని వెళ్లేందుకు అనుమతి నిస్తున్నట్టు ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. స్థానిక అవసరాలకు మాత్రమే ఎడ్ల బండ్లు, ట్రాక్టర్లల్లో ఇసుకను తీసుకెళ్లవచ్చని సవరణ ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. అలాగే ఇసుకపై సీనరేజ్ వసూళ్లు కూడా ఎత్తివేస్తున్నట్లు సీఎం చంద్రబాబు ప్రకటించారు. లారీల్లో 40 టన్నులకు మించి ఉన్నా అధిక లోడ్ జరిమానాలు ఉండవని సీఎం వెల్లడించారు. టీటీపీ ప్రజాప్రతినిధుల సమావేశంలో సీఎం చంద్రబాబు ఈ కీలక ప్రకటన చేశారు. తాజాగా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల పట్ల గృహ నిర్మాణ దారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. లోడింగ్, రవాణా ఖర్చులతోనే ఇసుక తరలించుకునే వెసులుబాటు గృహ నిర్మాణదారులకు కలుగుతుంది. దీంతో ఇకపై ఇసుక ఇబ్బందులు తొలగిపోతాయని భావిస్తున్నారు.

## గర్భిణికి తప్పని డోలీ మోత

- గర్భిణికి తప్పని డోలీ మోత
- గర్భిణిని డోలీపై తరలిస్తున్న కుటుంబ సభ్యులు
- కర్రీగుడ నుంచి ఐదు కిలోమీటర్లు కాలినడకన గుమ్మకు..



**అనంతగిరి, అక్టోబరు 19 రిపబ్లిక్ న్యూస్**

మారుమూల గ్రామాలకు సరైన రహదారి లేకపోవడంతో గిరిజనులకు డోలీ మోతలు తప్పడం లేదు. మండలంలోని మారుమూల గుమ్మ పంచాయతీ కర్రీగుడ గ్రామానికి చెందిన బడ్నాయిన రాములమ్మ నిండు గర్భిణి. శనివారం ఉదయం ఆమెకు పురిటి నొప్పులు ప్రారంభమయ్యాయి. గ్రామానికి రహదారి సౌకర్యం లేకపోవడం అంబులెన్స్ వచ్చే పరిస్థితి లేదు. దీంతో గర్భిణి భర్త బడ్నాయిన సన్యాసిరావు, మరొకరి సాయంతో రామ్ములమ్మను దట్టమైన అటవీప్రాంతం గుండా ఐదు కిలోమీటర్లు డోలీపై గుమ్మ గ్రామం వరకు తీసుకువచ్చారు. అక్కడ నుంచి ఆటోలో ఎస్.కోట ఆస్పత్రికి తరలించినట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. అ?ధికారులు స్పందించి, రహదారి నిర్మాణానికి కృషిచేయాలని గిరిజనులు వేడుకుంటున్నారు.



# నూలు వడకక.. పూట గడవక!

- చేయూత కరువైన చేనేత బతుకులు
- ఒకప్పుడు వైభవం.. నేడు కూటి కోసం తిప్పలు
- సంతల్లో పొగాకు, తమలపాకుల వ్యాపారం
- చౌదరిగూడలో చేనేత కార్మికుల బతుకు ఛిద్రం
- రోడ్డుపై పొగాకు అమ్ముకొని జీవిస్తున్నాం

2 లో

**తెలంగాణ రిపబ్లిక్ న్యూస్19 :** ఒకప్పుడు చేనేత వైభవాన్ని కళ్లకు కట్టారు.. ఇక్కడ తయారు చేసిన వస్త్రాల నైపుణ్యాన్ని అంగళ్లు పెట్టి మరీ ప్రపంచానికి పరిచయం చేశారు చౌదరిగూడ చేనేత కార్మికులు. ఇదంతా గతం.. ఇక వర్తమానంలోకి వస్తే కూటి కోసం కోటి తిప్పలు పడుతూ ఉపాధి వెతుక్కుంటూ ఇతర ప్రాంతాలు, రాష్ట్రాలకు వలసబోతున్నారు. నాడు చేనేత వైభవానికి ప్రతీకగా నిలిచిన చౌదరిగూడ మండల కేంద్రం నేడు వెలవెలబోతోంది.

## జగన్ కల్తీ మద్యం వల్ల 50 లక్షల మంది లివర్, కిడ్నీ సమస్యలకు గురయ్యారు: మంత్రి కొల్లు రవీంద్ర

- జగన్ వ్యాఖ్యలకు కొల్లు రవీంద్ర కౌంటర్
- ఆదాయం పోయిందన్న బాధతో జగన్ దిక్కుమాలిన వ్యాఖ్యలు చేస్తున్నారని ఫైర్
- తప్పుడు ఆరోపణలు చేస్తే ప్రజలు సహించరని స్పష్టీకరణ

2 లో



# ఇంటర్ విద్యార్థినిపై పెట్రోల్ పోసి నిప్పంటించిన మాజీ ప్రియుడు...

నిందితుడు విఘ్నేశ్ కోసం పోలీసులు తీవ్రస్థాయిలో గాలిస్తున్నారు.

ఈ ఘటనపై సీఎం చంద్రబాబు ఆరా తీశారు. వెంటనే నిందితుడ్ని పట్టుకోవాలని జిల్లా పోలీసు ఉన్నతాధికారులను ఆదేశించారు. అధికారులతో ఫోన్ లో మాట్లాడిన చంద్రబాబు... బాధితురాలి ప్రస్తుత పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆ అమ్మాయికి అందుబాటులో ఉన్న అత్యుత్తమ వైద్య చికిత్స అందించేలా చూడాలని స్పష్టం చేశారు.

ఇక, ఘటన పూర్వాపరాల్లోకి వెళితే... ఆ అమ్మాయి, విఘ్నేశ్ చిన్నప్పటి నుంచి స్నేహితులు. ఇటీవల ఆ యువకుడు మరో అమ్మాయిని పెళ్లి చేసుకున్నాడు. అయినప్పటికీ ఇంటర్ విద్యార్థినితో సంబంధం కొనసాగించాలని భావించాడు. నీతో మాట్లాడాలి అంటూ ఆ అమ్మాయిని కోరాడు. ఆ అమ్మాయి రాకపోతే చనిపోతానని బెదిరించాడు. దాంతో ఆ అమ్మాయి కాలేజీ నుంచి ఆటో ఎక్కి అతడు చెప్పిన చోటకు వచ్చింది.

ఇద్దరూ కలిసి బద్వేలుకు 10 కిలోమీటర్ల దూరంలోని సెంచరీ ప్లైవుడ్ ఫ్యాక్టరీ వద్దకు వచ్చారు. అక్కడ ఇద్దరి మధ్య ఏం జరిగిందో తెలియదు కానీ... విఘ్నేశ్ ఆ అమ్మాయి పెట్రోల్ పోసి నిప్పంటించాడు. అక్కడికి సమీపంలోని పొలాల్లో పనిచేసుకుంటున్న రైతులు ఆ విద్యార్థిని అరుపులు విని అక్కడికి వచ్చి మంటలు ఆర్పారు.

రైతుల రాకను గమనించి యువకుడు అక్కడ్నించి పరారయ్యాడు. స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో, పోలీసులు వచ్చి ఆ విద్యార్థినిని బద్వేలులోని ఓ ఆసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం కడపలోని రిమ్స్ కు తరలించారు. ఆ అమ్మాయి 80 శాతం కాలిన గాయాలతో బాధపడుతుండడంతో, ప్రాణాపాయ స్థితిలో చికిత్స పొందుతోంది. జిల్లా జడ్జి ఆమె వాంగ్మూలాన్ని నమోదు చేసుకున్నారు.

ఈ ఘటనపై వైఎస్సార్ జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ స్పందిస్తూ... నిందితుడి కోసం నాలుగు పోలీసు బృందాలు గాలిస్తున్నాయని వెల్లడించారు. యువకుడు, విద్యార్థిని బద్వేలు పట్టణానికి సమీపంలోని ఒకే ప్రాంతానికి చెందినవారని తెలిపారు.

# గ్రూప్-1 పరీక్షలు, జీవో 29పై సీఎం రేవంత్ కీలక ప్రకటన..

సీఎం రేవంత్. పోలీస్ డ్యూటీ ముగింపు వేడుకల్లో పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. గ్రూప్ 1 అభ్యర్థుల ఆందోళనలు, పరీక్షల నిర్వహణపై స్పందించారు.

మరోవైపు పోలీసులకు కీలక ఆదేశాలు ఇచ్చారు సీఎం రేవంత్ రెడ్డి. ఆందోళన చేస్తున్న గ్రూప్ 1 అభ్యర్థులపై ఎలాంటి కేసులు పెట్టొద్దని పోలీసులను ఆదేశించారు. కొందరు అభ్యర్థులు భావోద్వేగంలో ఉన్నారని, వాళ్లపై లాఠీఛార్జ్ చేయాల్సిన అవసరం లేదన్నారు. వాళ్లపై కేసులు పెడితే పోటీ పరీక్షల్లో రాణించినా ఉద్యోగాలకు అనర్హులు అవుతారని సీఎం రేవంత్ అన్నారు. ఆందోళన చేస్తున్న విద్యార్థులు గ్రూప్ 1 ఎగ్జామ్స్ లో పాసైతే.. తెలంగాణ పునర్ నిర్మాణంలో భాగస్వాములు అవుతారని ముఖ్యమంత్రి రేవంత్ చెప్పారు.

గ్రూప్ 1 పరీక్షలు వాయిదా వేయాలంటూ అభ్యర్థులు చేస్తున్న ఆందోళనలపై కీలక వ్యాఖ్యలు చేశారు సీఎం రేవంత్. పోటీ పరీక్షలు నిత్యం వాయిదా వేయడం వల్ల విద్యార్థులకే నష్టం అన్నారు. తరుచూ ఎగ్జామ్స్ వాయిదా వేస్తే విద్యార్థులు.. ఇతర పరీక్షలకు ప్రిపేర్ అవ్వలేరని అన్నారు. గడిచిన పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యోగాల భర్తీని గాలికి వదిలేసిందని మండిపడ్డారు. గతంలో బీఆర్ఎస్ నేతలు ఏ రోజైనా నిరుద్యోగులను కలిశారా? అని ప్రశ్నించారు. పరీక్షల నిర్వహణను న్యాయస్థానాలు కూడా సమర్థించాయని సీఎం రేవంత్ గుర్తు చేశారు. విద్యార్థులు తమ విలువైన సమయాన్ని వృథా చేసుకోకుండా, వెంటనే ఆందోళన విరమించి.. ఎగ్జామ్స్ కు సిద్ధం కావాలని సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు.

జీవో 29 వల్ల రిజర్వేషన్ అభ్యర్థులకు అన్యాయం జరుగుతుందన్న వాదనపై సీఎం రేవంత్ స్పందించారు. గ్రూప్ 1 నోటిఫికేషన్ తో పాటే జీవో 29 ఇచ్చామన్నారాయన. రిజర్వేషన్లు, ఖాళీల భర్తీలో ఒక పోస్టుకు 50 మందిని పిలవాలని నిర్ణయించామన్నారు. 563 గ్రూప్ 1 పోస్టులకు మెయిన్స్ కోసం ఇలానే ఎంపిక చేశామని వెల్లడించారు. ప్రిలిమ్స్ అయ్యాక కొందరు ఒక పోస్టుకు 100 మందిని పిలవాలని అంటున్నారు.. ఆరోజే దీనిపై ముందుకు వచ్చుంటే ఆ తరహా జీవోనే ఇచ్చే వాళ్లం అని సీఎం రేవంత్ వ్యాఖ్యానించారు.

"ఫిబ్రవరిలో నోటిఫికేషన్ ఇచ్చినప్పుడు జీవో 29 ఇచ్చి విధి విధానాలను ఖరారు చేసి గతంలో ఇచ్చిన జీవో 55 రద్దు చేసి.. గ్రూప్ 1 నోటిఫికేషన్ ఇచ్చాం. ఆ నోటిఫికేషన్ ఇచ్చినప్పుడు జీవో 29 ఇవ్వడం జరిగింది. జీవో 29 అంటే.. రిజర్వేషన్లు, ఖాళీల భర్తీలో ఒక పోస్టు ఖాళీ ఉంటే 50 మందిని పిలవాలని ఆ రోజే నిర్ణయించాము. 536 గ్రూప్ 1 పోస్టులకు గాను.. మెయిన్ ఎగ్జామ్స్ కు 1:50 ప్రకారం.. దాదాపు 31వేల మంది విద్యార్థులను మెరిట్ ఆధారంగా ఎంపిక చేయడం జరిగింది. 1:50 నోటిఫికేషన్లు ఇచ్చి, అప్లికేషన్లు తీసుకుని, స్క్రూటినీ చేసి, ప్రిలిమ్స్ ఎగ్జామ్స్ నిర్వహించాక.. వితండ వాదాన్ని ఎత్తుకున్నాయి కొన్ని రాజకీయ పార్టీలు. 1:50 కాదు 1:100 పిలవాలని, అలా చేస్తే ఎక్కువ మంది మెయిన్స్ లో పాల్గొనేందుకు అవకాశం వస్తుందని అంటున్నారు. ఒక్కసారి నోటిఫికేషన్ లో ఇచ్చిన నిబంధనలను మధ్యలో మారిస్తే కోర్టులు ఊరుకుంటాయా? అలా మార్చిన ప్రతీసారి పరీక్షలను రద్దు చేసిన సందర్భం, కోర్టు జడ్జిమెంట్లు ఉన్నాయి. కాబట్టి, మీరు.. నోటిఫికేషన్ ఇచ్చిన రోజే నిజంగానే 1:100 కోరుకుని ఉంటే ఆ రోజే మీరు ముందుకు వచ్చి ఉంటే రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే నోటిఫికేషన్ లో 1:50 బదులు 1:100 ఇచ్చి ఉండే వాళ్లం" అని స్పష్టం చేశారు సీఎం రేవంత్ రెడ్డి.

# ఏపీ మోడల్ స్కూల్ డోన్ నందు ప్రస్తుతం జరిగే నేరాలపై అవగాహన

## గుడ్ టచ్ బాడ్ టచ్, మహిళా సంబంధిత నేరాలు, సైబర్ క్రైమ్, డ్రగ్స్, లోన్ యాప్ మోసాలు, రహదారి భద్రతా నియమాలు,ఆత్మహత్య ఆలోచనల నివారణ పై పాఠశాల విద్యార్థులకు అవగాహన

## సబ్ ఇన్స్పెక్టర్ కెంమమత

**నంద్యాల క్రైం, అక్టోబర్ 19, (రిపబ్లిక్ న్యూస్):** డోన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల ఏపీ మోడల్ స్కూల్ నందు జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు 6వ తరగతి నుండి ఇంటెర్ విధ్యార్తిని, విద్యార్థులతో సబ్ ఇన్స్పెక్టర్ మమత ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ సంధర్భంగా పాఠశాల విద్యార్థులతో స్కూల్ ప్రాంగణంలో సమావేశమై డ్రగ్స్, మహిళలపై జరిగే అఘాయిత్యాలు, బాలికల సంరక్షణ చట్టం (ఫోక్సో చట్టం), సైబర్ క్రైమ్, రహదారి భద్రత నియమాలు,ఆత్మహత్య ఆలోచనల నివారణ మొదలగు అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రస్తుత సమాజంలో ఆడపిల్లలు, మహిళలు, యువత ఎదుర్కొంటున్న సవాళ్ల గురించి వివరించారు. బాలికలు మహిళలు ఏదైనా ఆపద సమయంలో



డయల్ 100/112 కు ఫోన్ చేసి పోలీసులు వారి సహాయాన్ని తక్షణమే పొందాలని సూచించారు. ఈ సృష్టికి మూలం ఒక స్త్రీ కాబట్టి అటువంటి స్త్రీలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తెలియజేశారు.మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని ఒక్కసారి అలవాటు పడితే అవి మీ జీవితాన్ని, మీ చుట్టూ ఉన్న వారి జీవితాలను నాశనం చేస్తాయి. మీకు ఎవరికైనా మాదకద్రవ్యాల సంబంధిత కార్యకలాపాల సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి. మాదక ద్రవ్యాలు లేని సమాజ నిర్మాణంలో మీరు కూడా భాగస్వామ్యం కావాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. అపరిచిత వ్యక్తుల నుండి వచ్చే లింక్లపై క్లిక్ చేసేటప్పుడు లేదా డౌన్లోడ్ చేసేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి. వ్యక్తిగత సమాచారాన్ని లేదా ఓటీపీలను ఎవరితోనూ పంచుకోకూడదు. మొబైల్ దొంగతనం, సైబర్ క్రైమ్, ఫేక్ లోన్ యాప్స్ మోసాల గురించి వివరించి, అపరిచుతుల నుంచి వచ్చే ఫ్రెండ్ రిక్వెస్టులు అంగీకరించవద్దు.మీ వ్యక్తిగత వివరాలు సోషల్ మీడియా ఖాతాలో పంచుకోవద్దు.వాటిని ఎలా ఎదుర్కోవాలో ముందస్తు జాగ్రత్తలను వివరించారు.ఎవరైన సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోతే వెంటనే 1930 కి కాల్ చేసి గాని ప్రభుత్వ సైబర్ క్రైమ్ వెబ్ సైట్ లో 24 గంటల లోపల ఫిర్యాదు చేయండి. లైసెన్స్ లేకుండా వాహనం నడిపితే, ఎవరైనా మైనర్ లు వాహనం నడిపితే వాహనాన్ని సీజ్ చేసి వారి తల్లిదండ్రుల పై కేసు నమోదు చేయాల్సి ఉంటుంది. ద్విచక్ర వాహనంలో ర్యాష్ డ్రైవింగ్ చేయకూడదని, రహదారిపై మీ కళ్ళ ముందు ఏదైనా అనుకోని సంఘటన జరిగితే వెంటనే డయల్ 100/112 ద్వారా పోలీసులకు సమాచారం ఇవ్వాలి. ప్రతి ఒక్కరూ బాధ్యత గల పౌరులుగా రహదారి భద్రత నియమాలను పాటించి మెరుగైన సమాజ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. క్రమశిక్షణతో బాధ్యతగా చదువుకొని మీ యొక్క తల్లిదండ్రులకు సమాజానికి ఉపయోగపడాలని సూచించారు. విద్యార్థి దశ నుండి మంచి క్రమశిక్షణ కలిగి, చదువుకున్నటువంటి వారికి మంచి భవిష్యత్తు ఉంటుందని ఈ అవగాహన కార్యక్రమంలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ చంద్రకాంత్ యాదవ్, విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# 'గంధర్వ' లోక మలయమారుతాలు

వృత్తిపరమైన వాగుడుకాయ (సంతోషాన్ని ఇవ్వడమే కాకుండా లాభదాయమైన ఔద్యోగిక వ్యవహారం)కు ఎదురయ్యే సంకటాలలో ఒకటి ఉపన్యాసాన్ని వెలువరించిన అనంతరం స్వీకరించే కానుకలు. ఈ కానుకలు చాలా బరువుగా ఉండడం కద్దు. అయితే అవి చాలవరకు నిరుపయోగకరమైనవి. ఉదాహరణకు ఆతిథేయి సంస్థ పేరు, లోగో ముద్రించి ఉన్న ఫలకాలు. అప్పుడప్పుడు పుష్పగుచ్ఛం మొదలైన సౌందర్యాత్మక కానుకలు లభిస్తాయి. అయితే ఉపన్యాసం వెలువరించింది బెంగళూరు కాక ఇతర ప్రదేశాలలో అయితే ఆ పువ్వులు ఇంటికి రాకముందే వాడిపోతాయి. మూడు దశాబ్దాలుగా వివిధ వేదికలపై ఉపన్యాసాలు వెలువరిస్తున్న నాకు చాలా అరుదుగా లభించిన ఒక విలువైన, నా మనస్సుకు అమితంగా నచ్చిన కానుక నేను చదువుకున్న ఢిల్లీ విశ్వవిద్యాలయంలోని ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్ నుంచి లభించింది. 2000 సంవత్సరం నాటి సందర్భమది. ఏ విషయంపై ఉపన్యసించానో నాకు ఇప్పుడు గుర్తులేదు. అయితే ఉపన్యాసం అనంతరం ఆతిథేయి నుంచి లభించిన కానుక ఏమిటో ఇప్పటికీ నాకు బాగా గుర్తు ఉన్నది. ఆ కానుక ఇప్పటికీ నావద్ద భద్రంగా ఉన్నది. అది కుమార్ గంధర్వ సంగీతపు ఎనిమిది వాల్యూమ్‌ల సీడీ సెట్. ఆ కానుకను ఆ ఇనిస్టిట్యూట్ డైరెక్టర్ ప్రొఫెసర్ అనిత రామ్‌పాల్ స్వయంగా ఎంపిక చేశారు. 1970ల్లో ఆమె, నేను ఢిల్లీ వర్శిటీ విద్యార్థులం. అప్పుడప్పుడు తన బాయ్‌ఫ్రెండ్ (ఆ తరువాత భర్త) అయిన భౌతిక శాస్త్రవేత్త వినోద్ రైనాతో కలిసి సంగీత కచేరీలకు నేను హాజరవుతుండడం ఆమెకు బాగా తెలుసు.

అప్పట్లో మేము వెళ్లిన గాన కచేరీలలో ఒకటి కుమార్ గంధర్వది. ఆయన తన భార్య వసుంధర కొమ్కలితో కలిసి ఆ కార్యక్రమంలో పాల్గొన్నారు మండి హౌజ్ సమీపంలోని ఫిక్కి ఆడిటోరియంలో ఆ సంగీత కచేరి జరిగినట్టు నాకు గుర్తు. దాదాపు రెండు గంటలపాటు కుమార్ గంధర్వ స్వరకల్పన చేసిన భజన్‌లు, జానపద గేయాలను ఆ భార్యాభర్తలు మధురంగా గానం చేశారు. అద్భుతం, సంపూర్ణంగా అద్భుతం ఆ వీనుల విందు. ఆడిటోరియం చివరివరుసలో కూర్చున్నప్పటికీ కుమార్ గంధర్వ లోకోత్తర గాన మాధుర్యం నన్ను బాగా పరవశుడిని చేసింది. ఆ పరవశత్వం ఎన్నటికీ మరువలేనిది. అనితా రామ్‌పాల్ నాకు కానుకగా ఇచ్చిన సీడీలలో ఆ రోజు కుమార్ గంధర్వ గానం చేసిన భజన్‌లు మరికొన్ని ఇతర కృతులు ఉన్నాయి. మనోహరమైన జోడ్ రాగాల గానం కూడా వాటిలో ఉన్నది. కవితాత్మక హమీర్, గ్రాండ్ శంకర రాగాలలో గానం చేసిన ఖయాల్స్ కూడా ఉన్నాయి. కుమార్ గంధర్వ రాగ నంద్‌లో అద్వితీయంగా గానం చేసిన రాజాన్ అబ్కో ఆ రె మొదలైన బండిష్‌లూ వాటిలో ఉన్నాయి. ఇప్పుడు చాలా అరుదుగా విన్పించే పత్మాంజరి రాగంలో గానం చేసిన 15 నిమిషాల ఖయాల్ నొకదాన్ని ప్రత్యేకంగా మళ్లీ మళ్లీ వింటుంటాను.నాకు కానుకగా లభించిన ఆ సీడీలను ఒక దశాబ్దం పాటు ఇంటి వద్ద పదే పదే వింటుండేవాణ్ణి. 2010లో కాబోలు ఐ పాడ్‌ను కొనుక్కున్న తరువాత వాటిని ఆ అధునాతన సాధనంలో భద్రపరిచాను. సుదూర విమాన ప్రయాణాలలో వాటిని వింటూ సుఖంగా విహరిస్తుంటాను. ఆ సీడీలలో సుప్రసిద్ధ నిర్గుణ్ భజన్‌లు ఉన్నప్పటికీ కుమార్ గంధర్వ స్వయంగా స్వరకల్పన చేయనప్పటికీ ఆయనకు అజరామర కీర్తిని సమకూర్చిన జమునా కినారే మోరాగావ్ వాటిలో లేదు.కుమార్ గంధర్వ గానంతో నాకు ఆత్మీయాను బంధం ఉన్నది. అయితే జమునా కినారేతో నా అనుబంధం ప్రత్యేకమైనది, వ్యక్తిగతమైనది. డెహ్రాడూన్‌లోని ఫారెస్ట్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్‌లో నేను పుట్టి పెరిగాను. నా తల్లిదండ్రుల గృహం ఆ సంస్థ ప్రాంగణం ఉత్తర దిక్కున చివరలో ఒక కొండపై టాన్స్ అనే నదీ దృశ్యాలు స్పష్టంగా కనిపించే చోట ఉన్నది. ఆ నది పశ్చిమ దిక్కుగా సాగి అసన్‌తో సంగమించి ఆ తరువాత మరింత పశ్చిమంగా మరికొన్ని మైళ్లు ప్రవహించి యమునా నదిలో కలుస్తుంది. క్షమార్హమైన అతిశయోక్తితో జమునా కినారే మోరాగావ్ పాట నా బాల్యంలో అంతర్భాగంగా ఉన్న టాన్స్ నది గురించేనని చెప్పుకోవడానికి సందేహించను. యమున ఉపనది తీరాన నేను పుట్టిన ప్రదేశం ఉన్నది. సెలవు రోజుల్లో మా కుటుంబం వ్యాహాళికై ఆ నదీతీరానికి వెళ్లేది. ఆ నది కొండల నుంచి మైదాన ప్రాంతంలోకి దిగే ప్రదేశంలో పావోంట సాహిబ్ అనే పవిత్ర సిక్కు మత ఆరాధనా మందిరం ఉండేది. ఆ గురుద్వారా నా బాల్య స్మృతులలో ప్రధానమైనది. కుమార్ గంధర్వ గానం చేసిన జమునా కినారే యు ట్యూబ్‌లో అందరికీ అందుబాటులో ఉన్నది. నేను ఏదైనా క్లిష్టమైన సమావేశాలకు వెళ్లే ముందు ఆ పాటను తప్పక వింటాను. అప్పుడప్పుడు కుమార్ గంధర్వ కుమారుడు ముకుల్ శివపుత్ర గానం చేసిన జమునా కినారేను కూడా వింటుంటాను. గంభీరమైన గానమది. ముకుల్ జై జయవంతి, కేదార్, ఖమాజ్ రాగాల ఆలాపన కూడా నాకు బాగా ఇష్టం. ఈ శరదృతువు ఆరంభంలో జమునా కినారేను ప్రత్యక్షంగా విన్నాను. తండ్రి ప్రతిభను పుణికిపుచ్చుకున్న కుమార్ గంధర్వ కుమార్తె కలాపిని కోమ్కలి గాన మాధురి అది. తండ్రి శత జయంత్యుత్సవాలలో భాగంగా బెంగళూరులో ఆమె పాట కచేరి జరిగింది. ఆ రాగ సుధా స్రవంతికి ముందు, జీవిత వివిధ దశలలోను, విభిన్న సందర్భాలలోను కుమార్ గంధర్వ ఛాయా చిత్రాల స్లైడ్ షో నిర్వహించారు. నన్ను అమితంగా ఆకట్టుకున్న, భావోద్వేగానికి లోనుచేసిన ఛాయా చిత్రం 1991లో ధార్వాడ్‌లో మల్లికార్జున్ మన్సూర్‌తో కుమార్ జీ ఉన్న బొమ్మ. బాంబే కర్ణాటకగా పిలవబడే ప్రాంతం (ఈ సీమ సాంస్కృతిక రాజధాని ధార్వాడ్)లో ఒక దశాబ్దంన్నర కాలంలో ఒకరి తరువాత ఒకరు పుట్టిన ఐదుగురు మహాగాయకులలో మన్సూర్ ఒకరు. ఆయనే అందరి కంటే పెద్దవాడు. ఆ సంగీత ప్రతిభామూర్తుల బృందంలో అందరికంటే చిన్నవాడు కుమార్ గంధర్వ. మిగతా ముగ్గురు గంగూబాయి హంగల్, భీమ్‌సేన్ జోషి, బసవరాజ్ రాజగురు. ఒకసారి కుమార్‌జీ ముందుగా తెలుపకుండా మన్సూర్ గృహానికి వెళ్లారు. సంగీతంలో తన సమస్కంధుడు అయిన కుమార్ గంధర్వ తన 'పెద్దన్న'ను చివరిసారి చూడడానికి వచ్చి ఉంటాడని మల్లికార్జున్‌జీ భావించారు. కుమార్‌జీ కంటే మన్సూర్ వయస్సులో చాలా పెద్దవాడు. పైగా నిరంతరాయంగా సిగరెట్‌పై సిగరెట్ కాల్చే ధూమపాన ప్రియుడు. ఆ మహాగాయకుల మధ్య ఈ చివరి సమావేశ మనంతరం కొద్ది రోజులకే కుమార్ గంధర్వ మరణించారు. మల్లికార్జున్ మన్సూర్ పరితాపానికి అంతులేకపోయింది. ఆయన్ను ఊరడించడం ఎవరికీ శక్యం కాలేదు. నా తమ్ముడు నా కంటే ముందే వెళ్లిపోయాడు అని మన్సూర్ రోదించారు (ఆ తరువాత కొద్ది నెలలకే మన్సూర్ కూడా మరణించారు). కలాపిని కొమ్కలి తన గాన కచేరీని తండ్రి భీమ్ పలాసి రాగంలో స్వరకల్పన చేసిన మూడు కృతులతో ఆరంభించారు.

# రాజధాని అమరావతి పనులను నేడు పునఃప్రారంభించనున్న చంద్రబాబు

ఏపీని ఎడ్యుకేషన్ హబ్ గా మార్చేందుకు ఎలాంటి విద్యా సంస్థలను ఆహ్వానించాలి? అనే అంశంపై చర్చించారు. అమరావతిని సంపద సృష్టికి కేంద్రంగా మార్చే వారికే భూముల కేటాయింపులు జరపాలని నిర్ణయించారు. టాప్ 10 కాలేజీలు, స్కూల్స్, ఆసుపత్రులు ఏర్పాటయ్యేలా ప్రణాళికలు రచించాలని అధికారులను సీఎం ఆదేశించారు.

మంగళగిరి మున్సిపాలిటీలో కలిపిన గ్రామాలను మళ్లీ వెనక్కి తీసుకురావాలని చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. ఇన్నర్ రింగ్ రోడ్డు, 4 లైన్లుగా కరకట్ట నిర్మాణంపై ముందుకు వెళ్లాలని ఆదేశించారు. రూ. 160 కోట్లతో 2,42,481 చదరపు అడుగుల్లో సీఆర్డీఏ కార్యాలయం నిర్మాణానికి ఈ సమావేశంలో ఆమోదం తెలిపారు. ఈ మేరకు ఈరోజు అమరావతి పనులు ప్రారంభం కానున్నాయి.

# పవన్ సమక్షంలో జనసేనలో చేరిన ముద్రగడ కుమార్తె క్రాంతి

ప్రజలకు కావాల్సిన కనీస అవసరాలు తీర్చేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. పల్లె పండుగ కార్యక్రమం గ్రామాల్లో అభివృద్ధికి ఊతమిస్తోందని, మునుపెన్నడూ లేని విధంగా పంచాయతీరాజ్ శాఖ సమర్థంగా పనిచేస్తోందని అన్నారు.

ఇటీవల ఎన్నికల సమయంలో పవన్ కల్యాణ్ పై ముద్రగడ పద్మనాభం తీవ్ర వ్యాఖ్యలు చేయడం తెలిసిందే. ఆ సమయంలో ముద్రగడ కుమార్తె క్రాంతి బాహాటంగా పవన్ కల్యాణ్ కు మద్దతు ప్రకటించారు.

అటు, పిఠాపురంలో పవన్ గెలిస్తే తన పేరు మార్చుకుంటానన్న ముద్రగడ... ఎన్నికల్లో పవన్ గెలవడంతో నిజంగానే తన పేరు మార్చుకున్నారు. తన పేరును ముద్రగడ పద్మనాభరెడ్డిగా మార్చుకున్నట్టు గెజిట్ కూడా విడుదల చేశారు.

# జగన్ కల్తీ మద్యం వల్ల 50 లక్షల మంది లివర్, కిడ్నీ సమస్యలకు గురయ్యారు: మంత్రి కొల్లు రవీంద్ర

ఏపీ ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర మాజీ సీఎం జగన్ పై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. జగన్ కల్తీ మద్యం వల్ల 50 లక్షల మంది లివర్, కిడ్నీ సమస్యలకు గురయ్యారని మండిపడ్డారు. గత ప్రభుత్వ హయాంలో ఎక్సైజ్ శాఖను నిర్వీర్యం చేశారని, సెబ్ పేరుతో అక్రమ మద్యం వ్యాపారానికి బాటలు వేసుకున్నారని విమర్శించారు.

వ్యవస్థలను దారుణంగా దెబ్బతీసి ఇప్పుడు మద్యం టెండర్లు, ఇసుక రవాణాలో అక్రమాలు జరుగుతున్నాయని నీతులు చెబుతున్నారు... సిగ్గుండాలి అంటూ కొల్లు రవీంద్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తన ఐదేళ్ల పాలనపై జగన్ చర్చకు రాగలరా? అని సవాల్ విసిరారు. ఆదాయం పోయిందన్న అక్కసుతో జగన్ దిక్కుమాలిన వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు.

ఇసుక విషయంలోనూ జగన్ దోపిడీకి పాల్పడ్డారని, రూ.1000 కోట్ల మేర ప్రజధనాన్ని జగన్ లూటీ చేశారని కొల్లు రవీంద్ర ఆరోపించారు. కూటమి ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు చేస్తే ప్రజలు సహించరన్న విషయాన్ని గమనించాలని హితవు పలికారు.

# నూలు వడకక.. పూట గడవక!

ఈ చేనేత కార్మికుడి పేరు అంజయ్య. వయస్సు 64ఏళ్లు. ఇతనికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఆ కుటుంబం 30 ఏళ్లకు పైగా చేనేత బట్టలు నేసి సొంతంగా వ్యాపారం నిర్వహించేది. అందులోనే లాభాలను గడిస్తూ దర్జాగా బతికేవారు. కాలక్రమేణా వస్త్ర వ్యాపారంలోకి కార్పొరేట్ సంస్థలు రావడంతో వారి జీవనోపాధి దెబ్బతిన్నది. దీంతో పూట గడవడం కూడా కష్టంగా మారింది. కొన్నాళ్ల పాటు కూలి చేస్తూ కుటుంబాన్ని పోషించుకున్నారు. ఆ పనులు కూడా దొరకడం కష్టమైంది. దీంతో ఆయన తన భార్యతో కలిసి పొగాకు, తమలపాకులు, సున్నం, కాసు తదితర వస్తువులను కొనుగోలు చేసి సంత రోజుల్లో పరిగి, మన్నెగూడ, చౌదరిగూడ, రంగాపురంలో విక్రయిస్తున్నాడు. రోజూ ఊళ్లు తిరుగుతూ విక్రయాలు జరిగితేనే పూట గడిచేది. తమకు చేనేత రంగం తప్ప ఇతర పనులు రాకపోవడం వల్లనే ఇలా బతకాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**కరువైన ప్రోత్సాహం**

కాలక్రమేణ ప్రభుత్వం నుంచి ఎలాంటి ప్రోత్సాహం లేకపోవడం, నూతన వస్త్ర సాంప్రదాయాలు మర్కెట్‌లోకి రావడంతో చేనేత పరిశ్రమ చతికిల పడింది. దీంతో చేనేత కార్మికులంతా కూలి పనుల కోసం స్వరాష్ట్రంతో పాటు, ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లారు. ఉన్న ఊరును వదిలి ఎక్కడికి వెళ్లలేక ఉన్న కొన్ని కుటుంబాలు మాత్రం ఇక్కడే కూలీలుగా మారారు. ఒకప్పుడు కేవలం 200 మీటర్ల దారం నేయడానికి రూ. 800 ఖర్చు వచ్చేదని, అందులో తమకు రూ. 200 మిగిలేదని, అలా రోజుకు కనీసం రూ.400 నుంచి రూ.800 వరకు సంపాదించే వారమని చెబుతున్నారు. కానీ ప్రస్తుతం రోజంతా కష్టపడ్డా కనీసం రూ.500 కూలి కూడా రావడం కష్టంగా మారిందని చేనేత కార్మికులు ఆవేదన వ్యకం చేస్తున్నారు.

**కుటుంబ పోషణ భారమైంది**

ఈ చేనేత కార్మికుడి పేరు కొంగరి నారాయణ. చౌదరిగూడ గ్రామం. ఆయనకు భార్య, ఇద్దరు పిల్లలు. చేనేత వస్త్రాలను తయారు చేయడంలో ఆయనది అందవేసిన చెయ్యి. పట్టు చీరలు, వస్త్రాల తయారీతో రోజుకు రూ.1,500 వరకు సంపాదిస్తూ తన కుటుంబంతో ఆనందంగా ఉండేవాడు. కాలక్రమేనా మార్కెట్‌లోకి రెడీమేడ్ దుస్తులు రావడం, కార్పొరేట్ సంస్థలు కూడా వస్త్ర వ్యాపారంలోకి అడుగు పెట్టడంతో చేనేత రంగం చతికిల పడింది. వస్త్రాలు నేసినా ఎవరూ కొనడానికి ముందుకు రాకపోవడంతో కుటుంబ పోషణ భారంగా మారింది. దీంతో చేనేత మగ్గాలను అటకెక్కించి తన కుటుంబంతో సహా అందరూ కూలి పనులకు వెళు తున్నారు. పిల్లల చదువులు కూడా అర్థంతరంగా నిలిచిపోయాయి. కూలి పనులు కూడా అంతంత మాత్రంగానే దొరుకుతుండటంతో జీవనం భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం సహకారాన్ని అందించి చేనేత కార్మికులను ఆదుకోవాలని కోరుతున్నారు.

**-కొంగరి నారాయణ, చేనేత కార్మికుడు**


**ప్రభుత్వం ఆదుకోవాలి**

చేనేత వస్త్రాలతో కళకళలాడే మా ఇల్లు.. నేడు జీవనాధారం లేక వెలవెలబోతుంది. నా భర్తతో కలిసి వస్త్రాలను తయారు చేసేవాళ్లం. అప్పట్లోనే ఖర్చులు పోను రోజుకు రూ. వెయ్యి నుంచి రూ.1500 సంపాదించే వాళ్లం. కానీ ప్రస్తుతం జీవనాధారం లేక బతుకు భారంగా మారింది. మా పిల్లలకు కూడా మంచి విద్యను అందించలేకపోయాం. పనిలేక కూలీలుగా మారినం. ప్రభుత్వం కనికరించి చేనేత కార్మికులను ఆదుకోవాలి.

# రన్నరప్‌గా జోగుళాంబ జోన్

## ట్రోఫీ అందుకుంటున్న మహబూబ్‌నగర్ అడిషనల్ ఎస్పీ ఏ రాములు

## పోలీస్ డ్యూటీమీట్‌లో రాష్ట్ర స్థాయి ట్రోఫీ అందుకున్న మహబూబ్‌నగర్ అడిషనల్ ఎస్పీ




**మహబూబ్‌నగర్, అక్టోబరు 19 రిపబ్లిక్ న్యూస్** రాష్ట్ర స్థాయి పోలీస డ్యూటీమీట్‌లో జోగుళాంబ జోన్ ఓవరాల్ రన్నర్‌పగా నిలిచింది. హైదరాబాద్‌లోని పోలీస్ అకాడమీలో జోగుళాంబ జోన్ నోడల్ అధికారిగా వ్యవహరించిన మహబూబ్‌నగర్ అడిషనల్ ఎస్పీ ఏ.రాములు ట్రోఫీని శనివారం అధికారుల నుంచి అందుకున్నారు. మహబూబ్‌నగర్ నుంచి కానిస్టేబుల్ శ్రీనివాసరెడ్డి వీడియోగ్రఫిలో సిల్వర్‌మెడల్, నారాయణపేట జిల్లా ఏఆర్ కానిస్టేబుల్ చంద్రశేఖర్‌గౌడ్ యాంటిసబోటేజ్ చెక్‌నందు సిల్వర్ మెడల్ గెలుచుకోవడం వల్ల జోగుళాంబ జోన్‌కు రన్నరప్ ట్రోఫీ దక్కింది. రాష్ట్ర స్థాయి ట్రోఫీ సాధించినందుకు జోన్ పోలీస అధికారులు, సిబ్బందిని డీఐజీ ఎల్ఎస్ చౌహాన్ అభినందించారు. ట్రోఫీ రావడంలో ప్రముఖ పాత్ర పోషించిన కానిస్టేబుల్స్ శ్రీనివాసరెడ్డి, చంద్రశేఖర్‌లను ప్రత్యేకంగా అభినందించారు. మహబూబ్‌నగర్ ఎస్పీ జానకి, నారాయణపేట ఎస్పీ యోగేశ్‌గౌతమ్ ప్రతిభ కనబరిచిన కానిస్టేబుల్స్‌కు అభినందనలు తెలిపారు.

## ప్రతి విద్యార్థికి, మానవులందరికీ భగవద్గీత పుస్తక ప్రసాదం అందాలి.

**డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తి.తి.దే.**



కర్నూలు, సెప్టెంబర్ 19, రిపబ్లిక్ న్యూస్ : తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉచితంగా అందిస్తున్న మానవులందరికీ భగవద్గీత పుస్తక ప్రసాదం ప్రతి విద్యార్థికి అందేలా పాఠశాల, కళాశాలల యాజమాన్యాలు, ఉపాధ్యాయులు, శ్రద్ధ వహించాలని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి విజ్ఞప్తి చేశారు. ఉమ్మడి కర్నూలు జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రతి విద్యార్థికి ఉచితంగా అందించుటకై తిరుమల తిరుపతి దేవస్థానములు రెండు లక్షల పుస్తకాలు మన జిల్లాకు అందించినట్లు తెలిపారు. ఈ 30 పేజీల పుస్తకంలో మానవ జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలంటే ఎదురయ్యే సవాళ్ళను ఎలా అధిగమించాలో తెలుపుతుందని, పరిపూర్ణ వ్యక్తిత్వ వికాసానికి దోహదం చేస్తుందని అన్నారు. పూర్తి వివరములకు 9059802265, 9441008677 నెంబర్ లకు ఫోన్ చేసి తెలుసు పోగలరు అని అన్నారు.

## వ్యవసాయ అధికారుల సూచనలు పాటించండి

**- మండల వ్యవసాయ అధికారిని స్వాతి**

**విఏఏలు క్షేత్రస్థాయికి వెళ్లి పైర్లను పరిశీలించండి**



బండి ఆత్మకూరు,అక్టోబర్ 19, (రిపబ్లిక్ న్యూస్):- అధిక వర్షాల కారణంగా పైర్లను కాపాడుకునేందుకు రైతులు వ్యవసాయ అధికారులు సూచించే సలహాలు, సూచనలు పాటించాలని మండల వ్యవసాయ అధికారిని స్వాతి కోరారు.శనివారం స్థానిక వ్యవసాయ కార్యాలయంలో ఆమె వ్యవసాయ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. వీఏఏలు క్షేత్రస్థాయిలో పొలాలను పరిశీలించి రైతులకు తగు సూచనలు ఇవ్వాలని ఆదేశించారు. ముఖ్యంగా నేల వాలిన వరి పైరును కాపాడుకునేందుకు రైతులు పొలంలో నుంచి నీటిని తొలగించి పనలను కట్టలు కట్టుకోవాలన్నారు. వీటితోపాటు గింజలు గట్టిపడిన పైర్లలో గింజలు మొలకెత్తకుండా రైతులు రెండు శాతం ఉప్పును పిచికారి చేసుకోవాలని సూచించారు. వర్షాలు తగ్గేంతవరకు ఎలాంటి ఎరువులను వాడరాదన్నారు.అలాగే పొగాకు రైతులు పంటను కాపాడుకునేందుకు సస్యరక్షణ చర్యలు చేపట్టాలన్నారు.ముఖ్యంగా వర్షాల కారణంగా ఆకులు వాలిపోయి ఉంటే వర్షాలు తగ్గిన తర్వాత 19:19:19 పెస్టిసైడ్స్ ను పిచికారి చేయాలన్నారు.ఈ సమావేశంలో వ్యవసాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన వార్డు సభ్యుల శిక్షణ



బండి ఆత్మకూరు,అక్టోబర్ 19, (రిపబ్లిక్ న్యూస్):- స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ వార్డు సభ్యులు,ఉప సర్పంచ్లకు నిర్వహించిన రెండు రోజుల శిక్షణా కార్యక్రమం శనివారం ముగిసింది.రెండో రోజు వార్డు సభ్యుల శిక్షణ కార్యక్రమంలో ఎంపీడీవో దస్తగిరి,ఈవోపిఆర్డి రామకృష్ణవేనిలు వార్డు సభ్యులకు శిక్షణను ఇచ్చారు. ముఖ్యంగా గ్రామ పంచాయతీల అభివృద్ధి ప్రణాళికపై అవగాహన కల్పించారు.అనంతరం శిక్షణలో పాల్గొన్న వార్డు సభ్యులకు సర్టిఫికెట్ అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ పరిపాలనాధికారిని శ్యామల,పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఆర్చరీలో సత్తా చూపిన రుద్రవరం ఆదర్శ పాఠశాల విద్యార్థులు

**ఆర్చరీలో రాష్టస్థాయికి ఐదుగురు విద్యార్థులు ఎంపిక...**

రుద్రవరం, అక్టోబర్ 19, (రిపబ్లిక్ న్యూస్)

జిల్లా స్థాయి ఆర్చరీ పోటీలలో రాణించి రుద్రవరం ఆదర్శ పాఠశాల విద్యార్థులు సత్తా చూపారు. జిల్లా స్థాయి నుండి రాష్ట్రస్థాయికి ఆర్చరీలో ఐదుగురు విద్యార్థులు ఎంపికయ్యారు. ఈనెల 18వ తేదీన నంద్యాలలో జరిగిన ఎస్ జిఎఫ్ అండర్ - 17, అండర్ - 14 ఆర్చరీ విభాగాలలో జిల్లా స్థాయిలో రాణించి రాష్ట్రస్థాయికి ఐదుగురు విద్యార్థులు ఎంపికయ్యారని ఓ ప్రకటన ద్వారా ప్రిన్సిపల్ నాగేశ్వరరావు తెలిపారు. ఆర్చరీ అండర్ 17 విభాగంలో పి చరిత, కే సుప్రజ, డి అలేఖ్య, కే రాఘవేంద్ర అలాగే అండర్ 14 విభాగంలో పి బాలాజీ రాష్ట్రస్థాయికి ఎంపిక అయ్యారని తెలిపారు. ఈ ఐదుగురు విద్యార్థులు నవంబర్ నెల 3,4,5 తేదీలలో పార్వతిపురం నందు నిర్వహించనున్న రాష్ట్రస్థాయి ఆర్చరీ పోటీలలో పాల్గొంటారని తెలిపారు. క్రీడలు శారీరక మానసిక ఎదుగుదలకు దోహదపడతాయని తమ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయిలో మంచి ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎంపిక కావాలని ప్రిన్సిపల్ నాగేశ్వరరావు వైస్ ప్రిన్సిపల్ సురేష్ కుమార్ ఆకాంక్ష వ్యక్తం చేశారు. ఆర్చరీలో రాణించి పాఠశాలకు మంచి పేరు గుర్తింపు తీసుకువస్తున్న ఈ ఐదుగురు విద్యార్థులను అలాగే క్రీడలలో రాణించేందుకు విద్యార్థులకు మంచి శిక్షణ ఇస్తూ విద్యార్థులు రాష్ట్రస్థాయికి ఎంపిక కావడంలో ఎంతో కృషి చేసిన పిడి శ్రీనివాసులు పాఠశాల ప్రిన్సిపల్ తో పాటు వైస్ ప్రిన్సిపాల్ సురేష్ కుమార్ పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థినీ విద్యార్థులు అభినందించారు.

## దేవాలయం అభివృద్ధికి 25116 దాతల విరాళం

రుద్రవరం, అక్టోబర్ 19, (రిపబ్లిక్ న్యూస్)

మండల కేంద్రమైన రుద్రవరంలోని శ్రీ కాశీ విశ్వేశ్వర ఆంజనేయస్వామి, శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయం అభివృద్ధికి దాతలు 25116 విరాళం ఆలయ నిర్వాహకులకు శనివారం అందజేశారు. రుద్రవరం మండలంలోని యల్లావత్తుల గ్రామానికి చెందిన పార్వశేఖర్ దేవాలయం అభివృద్ధికి తమ వంతు ఆర్థిక సహకారంగా 25116 నగదును విరాళంగా దేవాలయం అధ్యక్షుడు నూకల కృష్ణమూర్తి శెట్టి, కోశాధికారి కృష్ణమూర్తి, ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లుకు అందజేశారు. ఆలయం అభివృద్ధికి దాతలు ముందుకు వస్తున్నారని ఆలయం అభివృద్ధి చేయడమే కాకుండా స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని ఆలయ నిర్వాహకులు తెలిపారు.

# అభివృద్ధి, సంక్షేమం కూటమి లక్ష్యం...ఎమ్మెల్యే బుడ్డా.

**మండలంలో రూ 2 కోట్ల 25 లక్షల పనులకు భూమి పూజ.**

**వైసీపీ నేతల అవినీతి బండారులకు శ్రీకృష్ణ జన్మస్థానానికి పంపిస్తాం .**

వెలుగోడు అక్టోబర్ 19 రిపబ్లిక్ న్యూస్ రాష్ట్ర ప్రజల అభివృద్ధి, సంక్షేమం కూటమి ప్రభుత్వం లక్ష్యమని శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డ రాజశేఖర్ రెడ్డి అన్నారు. పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాల లో భాగంగా నియోజకవర్గంలో ప్రస్తుతం 20 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులను చేపట్టామన్నారు.వెలుగోడు మండలంలో రెండు కోట్ల 25 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టగా ఒక్క వెలుగోడు లోనే .70 లక్షలతో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు . శనివారం మండలంలోని తిమ్మన పల్లె, బోయ రేవుల ,వెలుగోడు, గుంతకందాల గ్రామాలలో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి భూమి పూజ నిర్వహించారు.గత ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వాన్ని ప్రజలు పూర్తిగా తిరస్కరించిన ఆ పార్టీ అధ్యక్షునికి, నాయకులకు సిగ్గు రావడం లేదన్నారు .ప్రతి విషయాన్ని రాజకీయం చేయడం తగదన్నారు.పేద ప్రజల ఆకలి తీర్చడానికి చంద్రబాబు నాయుడు అన్న క్యాంటీన్లను ఏర్పాటు చేసి ఐదు రూపాయలకే రుచికరమైనటువంటి ఆహారాన్ని అందిస్తుంటే వైసీపీ నాయకులకు ఎందుకు మంట అని ప్రశ్నించారు.గత ఐదు సంవత్సరాలలో రాష్ట్రం అభివృద్ధికి నోచుకోక వైసీపీ నాయకుల అవినీతితో, అనాలోచిత విధి విధానాలతో రాష్ట్రాన్ని అప్పుల దిబ్బగా మార్చారన్నారు.వైసిపి అవినీతి పరుల బండారం బయటపెట్టి శ్రీకృష్ణ జన్మస్థానానికి పంపించడం తధ్యమన్నారు.ఈ కార్యక్రమంలో అన్నారపు శశి రెడ్డి . అబ్దుల్లాపురం రఘు స్వామి రెడ్డి ,రామానాయుడు, వై సుధాకర్ రెడ్డి ,ఎం సుధాకర్ రెడ్డి, సూర్యనారాయణ రెడ్డి, బోయ రేవుల సర్పంచ్ పెద్ద సామన్న, ముల్లా అబ్దుల్ కలాం ,ఎల్లాల



కృష్ణుడు, డాక్టర్ జాకీర్ హుస్సేన్, మోమిన్ రసూల్, అమీర్ హంజా, ఖలీలుల్లా ఖాన్, హుస్సేన్, అజ్మతుల్లా అధికారులు తాసిల్దార్ శ్రీనివాసులు గౌడు, ఎంపీడీవో మధుసూదన్ రెడ్డి .ఏపీడి అన్వరా బేగం, పి ఆర్ ఈ ధని బాబు, ఏపీవో మల్లికార్జున, పి ఆర్ ఏ ఈ శ్రీనివాసులు, హౌసింగ్ ఏఈ శ్రీనివాసులు, ఆర్ ఐ వెంకటరామిరెడ్డి తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ప్రజల సమస్యలు తీర్చడానికి పల్లె పండుగ కార్యక్రమం

**నంద్యాల మండలం మిట్నాల , గుంతనాల గ్రామాలలో పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన నంద్యాల టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్**

నంద్యాల అక్టోబర్ 19 (రిపబ్లిక్ న్యూస్): నంద్యాల మండలం మిట్నాల , గుంతనాల గ్రామంలో జరిగిన "పల్లెపండగ కార్యక్రమం"లో అధికారులు, కూటమి నేతలతో కలసి పాల్గొన్న నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ .ఈ సందర్భంగా ముందుగా మిట్నాల గ్రామంలో రూ.12 లక్షల ఉపాధి హామీ నిధులతో గ్రామంలో సీసీ రోడ్ల , డ్రైనేజీ నిర్మాణ పనులకు భూమి పూజ నిర్వహించి శంకుస్థాపన చేశారు.అనంతరం గుంతనాల గ్రామంలో రూ.12 లక్షల ఉపాధి హామీ నిధులతో గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు.. అలాగే గ్రామ ప్రజల నుండి అర్జీలను స్వీకరించి వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు, ఈ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా పండగ వాతావరణంలో పల్లె పండగ కార్యక్రమం ఎంతో ఘనంగా జరుగుతుందని నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ఆదేశాలతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని అన్నారు.

ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ నంద్యాల



నియోజకవర్గ అభివృద్ధికి అన్నివిధాలుగా కృషి చేస్తానని

కూటమి ప్రభుత్వం వచ్చిన 4 నెలల్లోనే రూ.4,500 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామని, రాష్ట్రవ్యాప్తంగా 3 వేల కిలోమీటర్ల సిమెంట్ రహదారులు ప్రారంభించామని, ఆనాడు జగన్ రెడ్డి ఎందుకు చేయలేకపోయారని ప్రశ్నించారు?. 25వేల గోకులాలు నిర్మించి పాడి రైతులకు అండగా ఉండేలా పనులు ప్రారంభించడం జరిగిందని తెలిపారు, ఉద్యానవన రైతులకోసం 65 వేల ఎకరాల్లో పండ్ల తోటలు సాగుచేసి హార్టికల్చర్ హబ్ గా తీర్చిదిద్దేలా ముందుకు తీసుకెళ్తున్నామని అన్నారు. దీని వల్ల రైతులకు ఆర్థికంగా మేలు జరుగుతుందన్నారు. జగన్ ప్రభుత్వంలో అవినీతి, దోపిడీయే యజ్ఞంగా పనిచేశారని 14 లక్షల కోట్ల అప్పులు ప్రజల నెత్తిన పెట్టిపోయాడని ధ్వజమెత్తారు. అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళుగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తుందన్నారు. అధికారులు కూడా ప్రజలు మెచ్చేలా ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి అభివృద్ధికి పునరంకితం కావాలని సూచించారు. గత ఐదేళ్ల వైసిపి పాలనలో వ్యవస్థలన్నీ ధ్వంసం అయ్యాయని. అభివృద్ధిని గాలికి వదిలేసి సంక్షేమం పేరుతో ప్రజలను సంక్షోభంలోకి నెట్టివేశాడన్నారు. కూటమి ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన రాష్ట్ర పునఃనిర్మాణానికి చర్యలు చేపట్టిందన్నారు. నూతన రోడ్లు, మరుగు కాలువల నిర్మాణానికి శ్రీకారం చుట్టామన్నారు. దశలవారీగా అన్ని గ్రామాలలో రోడ్లు, డ్రెయిన్లు అభివృద్ధి చేసేలా పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతున్నట్లు పేర్కొన్నారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయమన్నారు.కొత్త పింఛన్లు అందించేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. ఎన్నికల హామీ మేరకు దీపావళి నుంచి ఉచిత గ్యాస్ సిలిండర్లు అమలు చేసేందుకు ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తున్నారు. నియోజకవర్గంలో అన్ని గ్రామాలను పక్కా ప్రణాళికతో అభివృద్ధి చేస్తామన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సాగునీరు, ఎరువులు అందించేలా చర్యలు తీసుకుంటున్నామని ఎన్ఎండి ఫిరోజ్ పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంపీడీవో , ఈఓఆర్డి , ఏఈ శంకర్ , టిడిపి నంద్యాల మండలం కన్వీనర్ మునగాల విశ్వనాథ్ రెడ్డి , మిట్నాల గ్రామ టిడిపి నాయకులు టిడిపి నంద్యాల జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు శీలం రాజేశ్వర్ రెడ్డి , శీలం నాగ సుబ్బారెడ్డి , మహేశ్వర్ రెడ్డి , చిలుకూరి రవి చౌదరి , ప్రదీప్ రెడ్డి , కేదార్ రెడ్డి , బాలసుబ్బారెడ్డి , విశ్వనాథ్ రెడ్డి , శేఖర్ రెడ్డి , గుంతనాల గ్రామ టిడిపి నాయకులు రామసుబ్బయ్య , కాశన్న , నాగేశ్వరరావు , ఆనంద్ , సర్పంచ్ మరియు అధికారులు , సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# గ్రామాలలో సిసి రోడ్లకు భూమి పూజ చేసి, ప్రారంభించిన నందికొట్కూరు ఎమ్మెల్యే







పాములపాడు అక్టోబర్ 19 (రిపబ్లిక్ న్యూస్):- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన 'పల్లె పండుగ' కార్యక్రమంలో భాగంగా ఈరోజు నందికొట్కూరు నియోజకవర్గంలోని పాములపాడు మండలంలోని, ఎర్రగుడూరు, బానుముక్కల గ్రామాలలో సీసీ రోడ్లకు నందికొట్కూరు నియోజకవర్గం ఎమ్మెల్యే గిత్త.జయసూర్య, టిడిపి నియోజకవర్గ నాయకులు మాంౘ్ర.సురేంద్రనాథ్ రెడ్డి, ప్రభుత్వ అధికారులతో, టిడిపి నాయకులతో కలిసి భూమి పూజ చేసి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గిత్త.జయసూర్య మాట్లాడుతూ (ఎంజిఎన్ఆర్ఇజిఎస్) ఉపాధి హామీ నిధులతో అక్టోబర్ 14 తేదీ నుండి 20 తేది వరకు పంచాయతీ వారోత్సవాలు జరుపుతున్నామన్నారు. పల్లె పండుగ ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 1500 కోట్లతో 30 వేల పనులను ప్రారంభిస్తున్నామని, 9 లక్షల కుటుంబాలకు ఉపాధి హామీ క్రింద వంద రోజుల పని కల్పిస్తున్నామని, 3000 కిలోమీటర్ల సిమెంట్ రోడ్లు, 500 కిలోమీటర్ల బీటీ రోడ్లు, 25 వేల గోకులం షెడ్ల నిర్మాణం, పదివేల ఎకరాలలో నీటి సంరక్షణ చర్యలు చేపడుతున్నట్లు తెలియజేశారు. మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంక్షోభంలో కూడా ప్రజా సంక్షేమానికి అభివృద్ధి బాటలు వేసిన గొప్ప వ్యక్తి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ- టీ. సరోజినీ వర్థినియా,ఎంపీడీవో యన్. చంద్ర శేఖర్, ఎస్సై- కే.సురేష్ బాబు, క్లస్టర్ ఇంచార్జ్ హరినాథ్ రెడ్డి, మండల కన్వీనర్ జి. రవీంద్రారెడ్డి, మిట్టకందాల మాజీ సర్పంచ్ %డ% టిడిపి సీనియర్ నాయకులు జి.హరిప్రసాద్ యాదవ్, జూటూరు షేక్.అబ్దుల్ హాఫీస్, భానుముక్కల బండ్లమూరి.వెంకటేశ్వరరావు, బానకచర్ల బల్లమూరి.చంద్రశేఖర్, పాములపాడు భూమా. రాములమ్మ, సి.గోవిందు, ఎర్ర గూడూరు శివ శంకర్ స్వామి, తావుర్ నాయక్, ఎంపీటీసీ- మంగమ్మ బాయి, రుద్రవరం సర్పంచ్ వీ.రామస్వామి, రిటైర్డ్ టీచర్ జాల.కృష్ణుడు, కరీం భాష, సురేష్ మరియు జనసేన పార్టీ నాయకులు నల్లమల రవికుమార్, సీనియర్ జన సైనికుడు జనసేన రాము, బిజెపి నాయకులు చల్లా. దామోదర్ రెడ్డి, ప్రభుత్వ అధికారులు పిఆర్-రాఘవేంద్ర ప్రసాద్, ఎంజిఎన్ఆర్ఐఎస్ -ఏపీఓ విమలమ్మ, తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి పిఏ.మద్దిలేటి, సోషల్ మీడియా ప్రతినిధి పసుల. శ్రీనివాసులు నాయుడు, అంగన్వాడి సూపర్వైజర్లు, వర్కర్లు, హెల్పర్లు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

# గ్రామ పంచాయతీల అభివృద్ధి ప్రణాళిక పై వార్డు మెంబర్లకు శిక్షణ

రుద్రవరం, అక్టోబర్ 19, (రిపబ్లిక్ న్యూస్) స్థానిక మండల పరిషత్ సమావేశ భవనంలో గ్రామ పంచాయతీల అభివృద్ధి ప్రణాళికలపై వార్డు మెంబర్లకు రెండో రోజు శనివారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఆర్థిక సంవత్సరంలో గ్రామ పంచాయతీలకు వచ్చే ఆదాయం వనరులను ప్రణాళికాబద్ధంగా పంచాయతీల అవసరాల మేరకు ఎలా సద్వినియోగం చేసుకోవాలి, పంచాయతీలో ఉన్న నిధులతో గ్రామంలో అభివృద్ధి పనులు ఎలా చేపట్టాలి అనే తదితర అంశాలపై వార్డు మెంబర్లకు శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. గ్రామ పంచాయతీకి ఆదాయ వనరులు ఎలా సమకూర్చుకోవాలి తద్వారా ప్రణాళిక బద్ధంగా వసతులు సౌకర్యాలు ఎలా సమకూర్చుకోవాలి తదితర అంశాలపై శిక్షణలో వివరించడం జరిగిందన్నారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం నిధుల ద్వారా గ్రామాలలో అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతోందని ఉపాధి పనులను సద్వినియోగం చేసుకునేలా గ్రామాలలో ప్రజలకు తెలియజేసేలా వార్డు మెంబర్లకు వివరించడం జరిగిందని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ట్రైనర్ కార్యదర్శి పాములేటి ఉపాధి ఈసీ సుబ్బన్న ఆయా గ్రామాల పంచాయతీ



కార్యదర్శులు వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

# అభివృద్ధి పేరుతో కూల్చివేస్తే సహించం -కండే ఆనంద్ గురూజీ

నంద్యాల అక్టోబర్ 19( రిపబ్లిక్ న్యూస్ ): పట్టణంలోని మున్సిపల్ తెలుగు తల్లి పార్క్ నందు ప్రభుత్వ మరియు ప్రైవేటు వ్యక్తుల నిధుల సహాయ సహకారంతో నిర్మించి గత 20 సంవత్సరాలు నుండి ఎలాంటి లాభాపేక్ష లేకుండా కుల మతాలకతీతంగా నంద్యాల ప్రజలకు యోగా ధ్యానం తో పాటు రక్తదాన శిబిరము, ఆరోగ్య శిబిరాలు పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూనాము. సేవా కార్యక్రమాలకు



ముందంజలో ఉన్న ఆయుష్ యోగా కేంద్రాన్ని 24 గంటలలో తీసివేయాలని లేనియెడల మున్సిపాలిటీ వారిచే కూల్చివేతకు గురికాక తప్పదని నంద్యాల మున్సిపల్ కమిషనర్ నోటీసులు ఇవ్వడం జరిగిందని... ఇది చాలా దారుణమని అన్నారు.పార్కు అభివృద్ధికి మేము సహకరిస్తామని కానీ ఇలా అభివృద్ధి పేరుతో మా యోగ సెంటర్ ను కూల్చివేస్తే సహించేది లేదని దీనికోసం ఎంతవరకైనా చట్టపరంగా ముందుకు వెళ్దామని యోగా నిర్వాహకులు కండె ఆనంద్ గురూజీ సభ్యులు తెలియజేశారు.

# ప్రధాన మంత్రి సురక్షా బీమా యోజన, ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన పథకాల లక్ష్యాలను అధిగమించండి.

**అన్ని పథకాల లక్ష్యాల సాధనలో జిల్లాను టాప్ 5 లో ఉంచండి. మానవతా దృక్పథంతో లబ్ధిదారులకు చేయూతనివ్వండి. బ్యాంకర్లను సూచించిన జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**





నంద్యాల ప్రతినిధి, అక్టోబర్ 19, రిపబ్లిక్ న్యూస్ :: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన పథకాల రుణాల మంజూరులో ప్రత్యేక శ్రద్ధ తీసుకొని కేటాయించిన లక్ష్యాలను మించి వృద్ధి రేటు సాధించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి బ్యాంకర్లు, సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ప్రధాన మంత్రి సురక్షా బీమా యోజన, ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, ప్రభుత్వ పథక రుణాల మంజూరుపై జాయింట్ కలెక్టర్ విష్ణుచరణ్ తో కలిసి బ్యాంకర్లు, సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ రీజనల్ మేనేజర్, ఏపీజీబీ రీజినల్ మేనేజర్, ఫైనాన్స్ లిటరసీ ప్రతినిధి, జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ, డిఆర్డిఎ పిడి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథక రుణాల మంజూరుకు సంబంధించి సంబంధిత అధికారులతో పాటు బ్యాంకర్లు కూడా సపోర్ట్ ఇచ్చి లబ్ధిదారుల అభ్యున్నతికి పాటుపడాలని సూచించారు. ప్రతి ఇళ్లు ఇండస్ట్రీ కావాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రధాన ఉద్దేశమని పీఎంఎఫ్ఎంఈ, ముద్ర లోన్లు, చేనేత కార్మికులు, స్వయం సహాయక సంఘాలు, పిఎంఈజిపి, పశుపోషణ తదితర రుణాలకు సంబంధించి కేటాయించిన లక్ష్యాలను సాధించలేక పోవడానికి గల కారణాలను విశ్లేషించాలని ఎల్డిఎం, బ్యాంకర్లను కలెక్టర్ ఆదేశించారు. బ్యాంకుల వారీగా కేటాయించిన లక్ష్యాల సాధనపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వ పథకాలకు సంబంధించిన రుణాలు మంజూరు చేయడంలో జాప్యం ఎందుకు చేస్తున్నారని కలెక్టర్ బ్యాంకర్లను ప్రశ్నిస్తూ... ఆలస్యం చేయకుండా బ్యాంకర్లు, సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకొని లబ్ధిదారుల రుణాల మంజూరుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ ఆదేశిస్తూ లక్ష్యాల సాధనలో నంద్యాల జిల్లాను టాప్ 5 లో ఉంచాలన్నారు.




కౌలు రైతులకు, పారిశ్రామిక రంగాలకు, పశు పోషణకు, చేపల ఉత్పత్తిదారులకు లక్ష్యానికి మించి రుణాలు అందజేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఎవరికైతే అవసరం ఉందో అలాంటివారికి మానవతా దృక్పథంతో సపోర్ట్ ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. బ్యాంకుల వారీగా లక్ష్యాల ప్రగతిపై ప్రతి 15 రోజులకు ఒకసారి నివేదికలు అందజేయాలని కలెక్టర్ ఎల్డిఎంను ఆదేశించారు. నవంబర్ రెండో వారంలో జరిగే సమావేశానికి 50 శాతం లక్ష్యం పూర్తి కావాలని కలెక్టర్ బాంకర్లను సూచించారు. సామాన్య ప్రజలకు ప్రమాద బీమా కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి సురక్షా బీమా యోజన, ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన పథకాల కింద అర్హులైన ఖాతాదారులను నమోదు చేయించి స్కీం ఉపయోగాలను వివరించాలన్నారు. 2025 జనవరి 15 వరకు 90 రోజుల పాటు గ్రామస్థాయిలో గ్రామసభలు నిర్వహించి కేటాయించిన లక్ష్యాలను మించి అధిగమించాలని కలెక్టర్ బ్యాంకర్లు, సంబంధిత అధికారులను ఆదేశించారు.

# శ్రీశైలం ఈఓ చంద్రశేఖర్ రెడ్డి . బాధ్యతల స్వీకరణ.



శ్రీశైలం, సెప్టెంబర్ 19, రిపబ్లిక్ న్యూస్ :: శ్రీశైలం ఈవో గా చంద్రశేఖర్ రెడ్డి నియామకం బాధ్యతల స్వీకరణ. శ్రీశైలం దేవస్థానం లో సహాయ కమిషనర్ గా విధులు నిర్వహిస్తున్న చంద్రశేఖర్ రెడ్డి ఇన్చార్జి ఈవోగా శనివారం బాధ్యతలు చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధి నిర్వహణలో అందరూ బాధ్యతాయుతంగా మెలిగి ఆలయ ప్రతిష్టను మరింత పెంపొందించాలని మునుపటి లాగానే సిబ్బంది అందరూ సహాయ సహకారాలు అందించాలని తెలిపారు.

# విద్యుత్ శాఖ ఫైనాన్స్ మెంబర్ పూజలు.



మహానంది, సెప్టెంబర్ 19, రిపబ్లిక్ న్యూస్ : మహానంది పుణ్యక్షేత్రంలో ఏ పి ఈ ఆర్ సి ఫైనాన్స్ మెంబర్ వెంకట రామా రెడ్డి పూజలు నిర్వహించారు. శనివారం కుటుంబ సమేతంగా మహానంది కి వచ్చిన వారికి టెంపుల్ ఇన్స్పెక్టర్ ఆర్ ఎస్ శ్రీనివాసులు స్వాగతం పలికారు. అనంతరం శ్రీకామేశ్వరి దేవి సహిత మహానందీశ్వర స్వామివార్ల కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కళ్యాణ మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేసి కండువాకప్పి స్వామివార్ల ప్రసాదాలను అందజేశారు. వారివెంట ఏ డి సుబ్రహ్మణ్యం, ఏ ఈ ప్రభాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ర్యాగింగ్ అంటే విద్యార్థి సెల్ఫ్ ఎస్టీమ్ దెబ్బతీయటమే

**జిల్లా ఎస్పీ బిందు మాధవ్..**

**చట్టం గురించి తెలియక చేశాను అంటే నో ఎక్స్క్యూజ్.... సెక్రటరీ, డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ జడ్జి లీలా వెంకట శేషాద్రి**

కర్నూల్ క్రైమ్ అక్టోబర్ 19 (రిపబ్లిక్ న్యూస్): ప్రతి వ్యక్తికి స్వీయ గౌరవం ఉంటుందని దాన్ని దెబ్బతీసే హక్కు ఎవరికీ లేదని, విద్యార్థులకు వారి స్వీయ గౌరవాన్ని దెబ్బతీసేలా ర్యాగింగ్ పేరుతో ఇష్టం లేని పనులు చేయిస్తే చట్టపరంగా కఠినమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ అన్నారు.

శనివారం కర్నూల్ మెడికల్ కాలేజీ యందు ప్రిన్సిపాల్ డా. కె. చిట్టి నరసమ్మ అధ్యక్షతన జరిగిన "ర్యాగింగ్ వ్యతిరేక అవగాహన సదస్సు" యందు వారు మాట్లాడుతూ ఇంట్లో తమ తమ్ముళ్లకు చెల్లెళ్లకు వారి సీనియర్స్ పేరిట కాలేజీలో ర్యాగింగ్ చేస్తే మీకు ఏ విధమైన భావన కలుగుతుందో అదే భావన మీ జూనియర్స్ ఎడల కూడా కలిగి ఉండాలని, ర్యాగింగ్ ఒక చెడ్డ సంస్కృతి అని,కాలం మారింది..ప్రతి ఒక్కరూ ఆండ్రాయిడ్ ఫోన్ వాడుతున్నారు అని ఇలా పాత కాలం పోకడ అయిన ర్యాగింగ్ మంచిది కాదని విద్యార్థులు అసలు అలాంటి ఆలోచనే చేయవద్దని కోరారు.

సెక్రటరీ డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ శ్రీ లీలా వెంకట శేషాద్రి మాట్లాడుతూ ర్యాగింగ్ వ్యతిరేక చట్టం చిన్నదే అని అయితే అందులో సెక్షన్లు చాలా కఠినతరమైనవని విద్యార్థులు తెలియక చేసామంటే చట్టం ఒప్పుకోదని చట్టం తన పని తాను చేస్తుందని కావున విద్యార్థులు ఆవేశంతోనో, ఇగోతోనో, నేను సీనియర్ అన్న భావనతోనో జూనియర్లను విద్యార్థులను వేధిస్తే ర్యాగింగ్ చట్టం వేసే శిక్షల వల్ల భవిష్యత్తు అంధకారమవుతుందని హెచ్చరించారు.

అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ %ఢ% ప్రిన్సిపాల్ డాక్టర్ కె చిట్టి నరసమ్మ మాట్లాడుతూ ఎన్.ఎం.సి %ఢ% యూనివర్సిటీ నిబంధనల మేరకు ర్యాగింగ్ విషయంలో కఠినంగా ఉంటామని విద్యార్థులు ఎవరు భయపడవద్దని ఎటువంటి సంఘటన జరిగినా నిర్భయంగా తమకు తెలియజేయాలన్నారు.ర్యాగింగ్ లాంటి సంఘటనలు జరగకుండా అన్ని స్థాయిలలో కమిటీలు వేసామన్నారు.

ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ సి.ప్రభాకర్ రెడ్డి, లీగల్ ఎయిడ్ కౌన్సిల్ మెంబర్ మనోహర్, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ హరి చరణ్, డాక్టర్ రేణుక,డాక్టర్ సాయి సుధీర్, డాక్టర్ విజయ ఆనందబాబు, వార్డెన్లు డాక్టర్ నాగేశ్వరరావు, డాక్టర్ మాధవి శ్యామల, విద్యార్థులు పాల్గొన్నారు. పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు జడ్జి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.

ఆంటీ లాగిన్ కమిటీ కన్వీనర్, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సాయి సుధీర్ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

# పోలీస్ స్టేషన్ పరిధిలలో వాహనాల తనిఖీలు, ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించిన పోలీసులు



నంద్యాల క్రైం, అక్టోబర్ 19, (రిపబ్లిక్ న్యూస్): జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు శనివారం అన్ని సాయంత్రం పోలీసు అధికారులు, సిబ్బంది జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధులలో వాహనాల తనిఖీలు, ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించి ప్రధాన రహదారులు, ముఖ్యమైన కూడళ్ళు లలో, బస్టాండు రైల్వేస్టేషన్ లలో పోలీసులు అపరిచిత వ్యక్తుల పై ప్రత్యేక దృష్టి సాధించారు. రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించారు. గంజాయి మత్తు పదార్థాలు వాడడం వల్ల కలిగే అనార్థాలను వివరించారు. వాహనాల తనిఖీలు, అక్రమ మద్యం, పేకాట, తదితర అసాంఘిక కార్యకలాపాల అడ్డుకట్టు వేసే విధంగా చర్యలు చేపట్టారు. సైబర్ నేరాలు పై అవగాహన కల్పించారు. పాత నేరస్తుల కదలికలపై ప్రత్యేక దృష్టి సాధించడంతోపాటు సత్ప్రవర్తనతో నడుచుకోవాలని సూచించారు. గ్రామాలలో ఎలాంటి గొడవలకు వెళ్లకుండా ప్రశాంతంగా జీవించాలని సమస్యలు ఏవైనా ఉంటే దృష్టికి తీసుకురావాలని గ్రామాల ప్రజలకు తెలియజేశారు.



# ఓటర్ల జాబితా సవరణ (ప్రత్యేక సంక్షిప్త సవరణ-2025)కు సంబంధించి పెండింగ్ లో ఉన్న క్లెయిమ్స్, అబ్జెక్షన్ లను వెంటనే పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

కర్నూలు, అక్టోబర్ 19(రిపబ్లిక్ న్యూస్)::-ఓటర్ల జాబితా సవరణ (ప్రత్యేక సంక్షిప్త సవరణ-2025)కు సంబంధించి పెండింగ్ లో ఉన్న క్లెయిమ్స్, అబ్జెక్షన్ లను వెంటనే పరిష్కరించాలని

జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ఈఆర్ఓ, ఏఈఆర్ఓ లను ఆదేశించారు..

శనివారం స్పెషల్ సమ్మరీ రివిజన్ -2025 అంశం పై ఈఆర్ఓ, ఏఈఆర్ఓ లతో కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు..

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 29 వ తేదీన డ్రాఫ్ట్ రోల్ ప్రచురించాల్సి ఉందన్నారు..ఈ సమయం చాలా కీలకం అని, ఈ లోపు ఎన్నికల కమిషన్ గైడ్ లైన్స్ ప్రకారం చేయవలసిన ప్రక్రియలను పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.. ప్రతి ప్రక్రియను జాగ్రత్తగా చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

ఓటర్ల జాబితా సవరణ కు సంబంధించి పెండింగ్ లో ఉన్న క్లెయిమ్స్, అబ్జెక్షన్ లను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..

కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి 625,ఆదోని అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి 520, ఎమ్మిగనూరు అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి 375 క్లెయిమ్స్ పెండింగ్ లో ఉన్నాయని, అలాగే కోడుమూరు, పత్తికొండ, ఆలూరు, మంత్రాలయం, పాణ్యం నియోజకవర్గాలలో కూడా క్లెయిమ్స్ మరియు అబ్జెక్షన్స్ పెండింగ్ లో ఉన్నాయని, వీటిని వెంటనే పరిష్కరించాలని ఈఆర్ఓలు, ఏఈఆర్ఓ లను కలెక్టర్ ఆదేశించారు.

అలాగే డెమోగ్రాఫిక్ సిమిలర్ ఎంట్రీస్ కి సంబంధించి 19 వేల వరకు పెండింగ్ లో ఉన్నాయని, వాటిని ఇప్పటికే పూర్తి చేయాల్సి ఉండగా ఇంకా ఎందుకు పెండింగ్ లో ఉన్నాయని కలెక్టర్ ఏఈఆర్ఓ లను ప్రశ్నించారు.. 30 రోజుల్లోపు వీటిని పరిష్కరించాల్సి ఉందని, 30 రోజులు దాటినా పెండింగ్ లో ఉంచిన ఏఈఆర్వో లకు వెంటనే నోటీసు లు ఇచ్చి వివరణ కోరాలని సంబంధిత ఈఆర్వో లను కలెక్టర్ ఆదేశించారు. ఈ అంశం పై ఈఆర్ఓ లు ఎప్పటికపుడు సమీక్షించుకుని వాటిని పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ఎన్నికల కమిషన్ ఆదేశాలను కచ్చితంగా పాటించాలని, నిర్దేశించిన సమయం



లోపు ప్రతి ప్రక్రియను పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు..

టెలికాన్ఫరెన్స్లో పాణ్యం అసెంబ్లీ ఈఆర్ఓ, జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, ఆదోని సబ్ కలెక్టర్, ఆదోని అసెంబ్లీ ఈఆర్ఓ మౌర్య భరద్వాజ్, పత్తికొండ అసెంబ్లీ ఈఆర్ఓ భరత్ నాయక్, కోడుమూరు అసెంబ్లీ ఈఆర్ఓ సందీప్ కుమార్, ఎమ్మిగనూరు అసెంబ్లీ ఈఆర్ఓ నాసర రెడ్డి , మంత్రాలయం అసెంబ్లీ ఈఆర్ఓ విశ్వనాథ్, ఆలూరు అసెంబ్లీ ఈఆర్ఓ రాము నాయక్, డిఆర్ఓ చిరంజీవి, ఏఈఆర్వోలు పాల్గొన్నారు.

**పోలీసు కుటుంబాలకు అండగా ఉంటాం ...**

**కర్నూలు జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఐపియస్**

**అమరవీరుల కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకుంటాం**

**కార్పస్ ఫండ్ చెక్కులు అందజేసిన ... జిల్లా ఎస్పీ.**

కర్నూల్ అక్టోబర్ 19 (రిపబ్లిక్ న్యూస్): విధినిర్వహణలో వారు చేసిన త్యాగాలు, సేవలు మరువలేనివి.

విధినిర్వహణలో వివిధ కారణాలతో అసాంఘిక శక్తుల చేతిలో మృతి చెందిన పోలీసు సిబ్బంది కుటుంబాల సంక్షేమ కోసం జిల్లా పోలీసు శాఖ ఎల్లప్పుడు కృషి చేస్తుందని కర్నూలు జిల్లా ఎస్పీ జి. బిందుమాధవ్ ఐపియస్ తెలిపారు.

శనివారం స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో ముగ్గురు అమరవీరుల కుటుంబాలు , విధినిర్వహణలో మరణించిన 10 మంది పోలీసు కుటుంబ సభ్యులతో జిల్లా ఎస్పీ సమావేశం నిర్వహించారు.

ప్రభుత్వ పరంగా అందాల్సిన ప్రయోజనాలు(బెనిఫిట్స్) జీవితభీమా, జిపిఎఫ్, పెన్సన్ గ్రాట్యూటి, ఎపిజిఎల్ ఐ, అర్హులైన కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకాల గురించి, కుటుంబ స్థితి గతులు, బాగోగులను అడిగి తెలుసుకున్నారు.

మంత్రాలయం పియస్ - హెడ్ కానిస్టేబుల్ ఎస్. రమేష్ భార్య రాధ కి రూ. 1 లక్ష కార్పస్ ఫండ్ చెక్కు ,

ఆర్మడు రిజర్వుడు హెడ్ కానిస్టేబుల్ పి. ఖాన్ భార్య నసీమ్ ఖాతున్ కి రూ. 1 లక్ష కార్పస్ ఫండ్ చెక్కులను జిల్లా ఎస్పీ గారు అందజేశారు.

జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఐపియస్ మాట్లాడుతూ...

అమరులైన పోలీసు కుటుంబాలకు అండగా ఉంటామన్నారు.

మృతి చెందిన పోలీసు కుటుంబాల సమస్యలను తెలుసుకోవడానికి ఈ సమావేశం ఏర్పాటు చేశామన్నారు.

సిబ్బంది సంక్షేమం కోసం అత్యధిక ప్రాధాన్యత ఇస్తామన్నారు.

సమస్యలు పరిష్కరించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామన్నారు.

ఏమైనా సమస్యలు ఉంటే డిపిఓ సిబ్బందిని గాని, జిల్లా ఎస్పీ సంప్రదించవచ్చున్నారు.

ఈ కార్యక్రమంలో కర్నూలు డిస్పీ జె. బాబు ప్రసాద్, ఎఆర్ డిఎస్పీ శ్రీనివాసరావు, స్పెషల్ బ్రాంచ్ సిఐలు ప్రసాద్, కేశవరెడ్డి, ఆర్ ఐ నారాయణ, పోలీసు సంఘం అధ్యక్షులు నాగరాజు , డిపిఓ సూపరింటెండెంట్ లు, అమర వీరుల పోలీసు కుటుంబాలు పాల్గొన్నారు.



**అశోక్ నగర్ చౌరస్తాలో...**

# బండి సంజయ్‌ని అదుపులోకి తీసుకున్న పోలీసులు

నిన్న గ్రూప్-1 అభ్యర్థుల మీద పోలీసులు లాఠీఛార్జ్ చేశారు. వారిని పరామర్శించేందుకు బండి సంజయ్ అశోక్ నగర్ వెళ్లారు. వారిని పరామర్శించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రూప్-1 అభ్యర్థులతో కలిసి సచివాలయానికి ర్యాలీగా బయలుదేరారు. పోలీసులు ర్యాలీని అడ్డుకోవడంతో వారితో బండి సంజయ్ వాగ్వాదానికి దిగారు. తాము సచివాలయానికి వెళ్లి తీరుతామని స్పష్టం చేశారు. దీంతో పోలీసులు ఆయనను అదుపులోకి తీసుకున్నారు.

**కాంగ్రెస్ ఖర్చు చేసిన ఆ డబ్బు బీఆర్ఎస్‌దే**

హర్యానా, జమ్ము కశ్మీర్ రాష్ట్రాలలో కాంగ్రెస్ పార్టీ ఖర్చు చేసిన డబ్బు బీఆర్ఎస్‌దేనని బండి సంజయ్ ఆరోపించారు. కేటీఆర్ అహంకారమే బీఆర్ఎస్ ప్రస్తుత పరిస్థితికి కారణమన్నారు. ఆయన వల్లే కేసీఆర్ సర్వనాశనం అయ్యారన్నారు.

కాంగ్రెస్, బీజేపీ ఎప్పటికీ ఒక్కటి కాదని, అసలు దోస్తీ కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్యే ఉందన్నారు. కాళేశ్వరంపై విచారణ జరుపుతామని కాంగ్రెస్ చెప్పిందని, మరి ఏమయిందని ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కేసీఆర్‌కు 41 సీఆర్పీసీ నోటీసులు ఎందుకు ఇవ్వడం లేదో చెప్పాలని నిలదీశారు.

printed and published by B.Nagendra on behaly of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501
EDITOR: B.NAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com